క్లుప్తంగా

క్రికెట్ టోర్నమెంట్


టోర్నమెంట్ ప్రారంభిస్తున్న వివేకానందరెడ్డి

వీరబల్లి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి, వివేకానందరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. దివంగత నేత గాలివీటి రామకృష్ణారెడ్డి పేరిట వారు ఏర్పాటు చేసిన టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. అతిథులు మాట్లాడుతూ మండల స్థాయి నుంచి దాదాపు 50 టీమ్‌లు పాల్గొంటాయన్నారు. టోర్నమెంట్‌లో విజేతకు రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30వేలు అందజేస్తారన్నారు. ప్రతి టీమ్ సోదర భావంతో ఆడాలని సమస్యలు వస్తే కమిటీ సభ్యులకు చెప్పి పరిష్కరించుకోవాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాయచోటి(జగదాంబసెంటర్): అన్నమయ్య జిల్లాలో పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్(పీఎంఎఫ్‌ఎంఈ)రె సమర్థంగా అమలు చేసేందుకు జిల్లా పరిధిలో 30 మంది జిల్లా రీసోర్స్ పర్సన్(డీఆర్‌పీ)ల నియమకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. 21 నుండి 30 సంవత్సరాలలోపు వయస్సు కలిగి, ఏదేని డిగ్రీ పూర్తిచేసి కంప్యూటర్, ఇంటర్నెట్ రంగంలో ప్రావీణ్యంగల వారంతా ఈ నెల 6వ తేదీలోగా దరఖాస్తు చేయాలన్నారు అర్హులన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాత పరీక్ష, ఇంటర్వ్యూలు ఈ నెల 8న ఉంటాయన్నారు.

5న హైందవ శంఖారావం


రామాపురం: ఈ నెల 5వ తేదీన విజయవాడలోని కేసరపల్లి లైలాగ్రీన్ మెడోస్ వద్ద నిర్వహించే హైందవ శంఖరావాన్ని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలను హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించాలని వీహెచ్‌పీ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోందన్నారు. హైందవ శంఖారావానికి లక్షలాదిగా హిందువులు తరలి రావాలని ఆయన కోరారు.

మద్యం అమ్మకాలపైనే శ్రద్ధ


పల్లె గ్రీష్మంత్‌రెడ్డి

నందలూరు: కూటమి ప్రభుత్వానికి మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ.. తల్లికి వందనం పథకంపై లేదని వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా యువజన విభాగం నాయకుడు పల్లె గ్రీష్మంత్‌రెడ్డి విమర్శించారు. స్థానిక విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ క్యాబినేట్ భేటీ జరగడంతో సంక్రాంతి పండగకు తల్లికి వందనం పథకం ప్రకటిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశగా ఎదురు చూశారన్నారు. కానీ ఆ పథకం పేరు క్యాబినేట్ భేటీలో ప్రస్తావించక పోవడం శోచనీయమన్నారు. మద్యం జపం చేస్తున్నారేగానీ, ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలను ఎందుకు అమలుచేయలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజలను మరోసారి మోసం చేయడానికి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భారీ స్కెచ్ వేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆశగా ఎదురుచూసిన మహిళలకు పంగనామం పెట్టి మోసం చేసింది ఈ కూటమి ప్రభుత్వమేనన్నారు.

వర్గీకరణ ఆపాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నందలూరు: ఎస్సీ మాల, ఎస్టీ మాదిగ సోదరులు ఐక్యంగా ఉంటూ వర్గీకరణ ఆపాలని అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోలంరెడ్డి మల్లికార్జున, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగం సంజీవ, దళిత కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాకి చంద్రమోహన్ డిమాండ్ చేశారు. కడప కలెక్టర్ సభా భవనంలో అధికారులకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సోదరులు నినాదాలు చేశారు. పందికాళ్ల ఎర్రయ్య, బండ్ల జయరాజ్, బండి పుల్లయ్య, చిట్టిబాబు, ఎస్‌వి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

నందలూరు: మండలంలోని మదన మోహనపురం సమీపంలోని మామిడి తోటలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది దాడులు నిర్వహించారు. పది మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద రూ.11700లు నగదు, పేకముక్కలు, పది మొబైల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

విజేతలకు సత్కారం

లక్కిరెడ్డిపల్లి: మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దు అనే కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి పోలీసులు నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలలో విజేతలకు శుక్రవారం సీఐ వెంకటకొండారెడ్డి, ఎస్‌ఐ వినోద్‌కుమార్ మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్‌ఐలను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ మస్తాన్, హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మంచుకురిసే వేళలో..


పచ్చని చెట్ల మధ్య కమ్ముకున్న పొగమంచు


కడప-అన్నమయ్య జాతీయ రహదారిపై అవల కనిపించని వాహనాలు


లక్కిరెడ్డిపల్లిలో కమ్మేసిన పొగమంచు

రామాపురం మండలంలోని కడప–అన్నమయ్య జిల్లాల ప్రధాన జాతీయ రహదారిలో శుక్రవారం దట్టమైన పొగమంచు కమ్మేసింది. ముఖ్యంగా గువ్వలచెరువు ఘాట్ రోడ్డులో వాహనాలకు లైట్లు వేసుకొని నడపాల్సిన పరిస్థితి ఏర్పడింది, దట్టమైన పొగమంచుతో ఎదురుగా వచ్చే వాహనాలు ఏమి కనబడే పరిస్థితి లేదు. తెల్లవారుజాము నుంచే దట్టమైన పొగమంచు కమ్మేయడంతో ఊటి వాతావరణం తలపించింది. తెల్లవారుజామునే ఆటో, వాహనాదారులు, ఇతరవాహనదారులు, విద్యార్థులు, చిన్నచితక వ్యాపారులు, పాల వ్యాపారులు , వివిధ రకాల పనుల కోసం బయటికి వచ్చిన ప్రజలు ప్రకృతి రమణీయతను చూసి పరవశించిపోయారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దట్టమైన పొగమంచు ఏర్పడటంతో ప్రజలు ప్రకృతి రమణీయ దృశ్యాలను తమ సెల్‌ఫోన్‌లలో బంధించి సంబరపడిపోయారు. ఉదయం 8:30 గంటల వరకు దట్టమైన పొగమంచు కారణంగా వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. తెల్లవారినప్పటికీ హెడ్ లైట్లు వేసుకుని నిదానంగా వాహనాలను నడపాల్సి వచ్చింది. అలసంద, పెసర పంటలు వేసుకున్న రైతులకు ఇబ్బంది కలుగుతోంది. – లక్కిరెడ్డిపల్లి, రామాపురం

కట్టుబాట్లను ధిక్కరించిన ధీరవనిత సావిత్రిబాయి


పుల్లంపేట ఎమ్మార్సీ కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న అధికారులు

రాయచోటి అర్బన్: మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అని యయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జాబీర్ అన్నారు. పట్టణంలోని అలీమాబాద్ ఉర్దూ హైస్కూల్‌లో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు, వెనుకబడిన కులాల మహిళలు చదువకూడదనే బలమైన కట్టుబాట్లను ధిక్కరించి చదువుకున్న ధీర వనిత సావిత్రిబాయి అన్నారు. బాలికల కోసం ప్రత్యేక పాఠశాల నిర్వహిస్తున్న తరుణంలో ఉన్నత కులాల వారి వేధింపులు, చేసిన అవమానాలను ఆమె ధైర్యంగా ఎదుర్కొన్నారని తెలిపారు. మహిళల అభ్యున్నతికోసం సావిత్రిబాయి చేసిన పోరాటంలో షేక్ ఫాతిమా అనే ముస్లిం మహిళ వెన్నుదన్నుగా నిలిచారన్నారు. మహిళలు వారిని ఆదర్శంగా తీసుకుని అన్ని రంగాల్లో రాణించాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్, మహమ్మద్‌బాషా, ఇందాద్, జగదీష్, నరసరాజు, చాంద్‌బాషా, రాజబాబు, అబ్దుల్‌లతీఫ్, రహంతుల్లాపాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి: స్థానిక ఎంఈవో కార్యాలయంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుక నిర్వహించారు. ఎంఈఓలు చక్రే నాయక్, వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో నిరంజన్, రామాంజనేయులు, మల్లికార్జున, బాబా పక్రుద్దీన్, రామ్మోహన్, చంద్రకళ, సుహాసినీ తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె: తిమ్మసముద్రం జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఆరిపుల్లా మాట్లాడుతూ బాలికల విద్యకోసం పోరాడి భారతదేశంలో విప్లవాన్ని రేకెత్తించిన ఒక అద్భుతమైన మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఖతీబుద్దీన్, సలీం, మణికంఠప్రసాద్, కరిమున్నీషా, శ్రీదేవి, పద్మలత, గౌసియా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె: మండల కేంద్రంలోని శ్రీరిషి అప్పర్ ప్రైమరీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పూలే సేవల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దామోదరవల్లి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పుల్లంపేట: మండలంలోని ఎంఆర్‌సీలో శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఎస్టీయు మండల అధ్యక్షులు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారులు జి.చక్రాధర్‌రాజు, నాగతిరుమలరావు మాట్లాడుతూ స్త్రీ విద్యకోసం సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారన్నారు. స్త్రీలు విద్యను అభ్యసిస్తే కుటుంబం, సమాజం, దేశం బాగుంటుందనే వారన్నారు. అనంతరం మండలంలోని సీనియర్ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.నరేంద్రనాథ్, ఎం.ప్రసాద్ రెడ్డి, వరదారెడ్డి, సయ్యద్ సర్తాజ్‌హుస్సేన్, వి.సిద్ధయ్య, ఆర్థిక కార్యదర్శి శివరాం, గౌస్, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

నందలూరు: జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి, విజయకుమారి, తులసీ, స్వర్ణలత, గీత, రమణమ్మ, గౌరీ, ఆర్‌వీ.రమణమ్మ, ప్రమీల, రాహుల్‌లను పాఠశాల ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి అనంతకృష్ణ, తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా, డాక్టర్ మీసరగండ నాగేంద్రప్రసాద్, శిల్పి ఆనందాచారి, గంగనపల్లి వెంకటరమణ, బోగా వెంకటసుబ్బయ్య, మస్తాన్, పాలేటి సుబ్బరాయుడు, గొంటుముక్కల వెంకటరమణ పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చేంత వరకూ పోరాడుదాం


గ్రామ సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

సుండుపల్లె: ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు వైఎస్సార్‌సీపీ పోరాడుతుందని అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాయవరంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బద్రీ రమేష్ నానమ్మ పాపులమ్మ మృతి చెందడంతో మృత దేహాన్ని సందర్శించి ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామస్థులకు భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే నిత్యావసరాల ధర పెంచుకుంటూ ఇపుడు ప్రజలపై విద్యుత్తు ఛార్జీల భారం మోపారన్నారు. ఈ కార్యక్రమంలో రామస్వామిరెడ్డి, ఆరంరెడ్డి, ఇస్మాయిల్, బీఎల్.నరసింహారెడ్డి, వైస్‌ఎంపీపీ రెడ్డమ్మ, జేసీఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, వైఎస్సార్‌సీపీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి


మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులు

రాయచోటి అర్బన్: జీవో 36 అమలు చేసి మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి.వి. రమణ డిమాండ్ చేశారు. తమ వేతనాలు పెంచాలంటూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు ఏడేళ్లుగా వేతనాలు పెంచలేదన్నారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ వాసుబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, దేవ, మల్లిఖార్జున, ఖాదర్‌వలి, శ్రీనివాసులు, ఈశ్వరరెడ్డి, చంద్రశేఖర్, రమేష్, రమణ, రెడ్డిప్రసాద్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట: మునిసిపల్ కార్మికులకు న్యాయం చేసేందుకు జీవో 36ను అమలుచేయాలని సీఐటీయూ నేత చిట్వేలిరవి డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎవీ.రమణ, ప్రసాద్, లక్ష్మీదేవి, ఎం.రమణ, యానాదయ్య, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సబ్‌కలెక్టర్

రాజంపేట: ఏపీ ఎన్‌జీఓ అసోసియేషన్ 2025 క్యాలెండర్‌ను రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవి శుక్రవారం ఆవిష్కరించారు. తన చాంబర్‌లో ఎన్‌జీవో తాలుకా అధ్యక్షుడు ఎస్వీ రమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వి.చంద్రశేఖర్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ ఓవీ.శివారెడ్డి, కోశాధికారి చంద్రయ్య, ఉపాధ్యక్షుడు రామాంజులు, కిరణ్, హరిప్రసాద్, వెంకటేష్ (ఆర్‌అండ్‌బీ), మురళీమోహనరావు, ఎం.హరిప్రసాద్, కె.వెంకటేశ్వర్లు, మహిళనేత శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు సబ్ కలెక్టర్‌ను ఎన్‌జీవో అసోసియేషన్ నాయకులు శాలువా కప్పి సత్కరించారు.

ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో...?



అధ్వాన దారిలో ప్రయాణం చేసేందుకు ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. సుండుపల్లె నుంచి పెద్దబలిజపల్లి, సామిసేనిగడ్డకు వెళ్లే రహదారిపై గోతులు ఏర్పడి నడిచి వెళ్లడానికి కూడా వీలులేకుండా తయారైంది. ఈ రహదారి మీదుగా ఐదు గ్రామాల జనం నిరంతరం రాకపోకలు సాగిస్తున్నారు. స్కూల్ బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు అధికంగా తిరుగుతుంటాయి. రోడ్డు బాగాలేకపోవడంతో వీరంతా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు. – సుండుపల్లె

ఉద్యోగుల బకాయిలపై ప్రభుత్వం స్పందించాలి


మాట్లాడుతున్న ఆదినారాయణరెడ్డి

రైల్వేకోడూరు అర్బన్: ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఎస్టీయూ నాయకులు ఆదినారాయణరెడ్డి డిమాండ్ చేసారు. స్థానిక ఎన్జీఓ హోమ్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని, అంతవరకు 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని తెలిపారు. ఉద్యోగుల పీఎఫ్, ఏపీజీఎల్, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తగ్గించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కన్వీనర్ వెంకటరమణ, బాలసుబ్రహ్మణ్యం, మస్తాన్‌బాషా, హరినాథ్, రామ్‌మోహన్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలకు పది కంప్యూటర్లు వితరణ


ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ రమణరాజు

రాజంపేట టౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు జోస్ ఆలుక్కాస్ జ్యూవెలరీ సంస్థ పది కంప్యూటర్లను శుక్రవారం అందజేసింది. జోస్ ఆలుక్కాస్ మేనేజర్ ఆర్.గణేష్, పీఆర్‌ఓ శరత్‌పవన్‌తో కలిసి ప్రిన్సిపల్ రమణరాజు పది కంప్యూటర్లతో ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పేదలేనని, సామాజిక బాధ్యతతో జోస్ ఆలుక్కాస్ సంస్థ కంప్యూటర్లను ఇవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థులు దాతల చేయూతను సద్వినియోగం చేసుకుని కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. జోస్‌ఆలుక్కాస్ సంస్థ మేనేజర్ గణేష్ మాట్లాడుతూ తమ సంస్థ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

కమిటీలదే బాలల హక్కులను కాపాడే బాధ్యత

రాయచోటి టౌన్: పాఠశాల యాజమాన్య కమిటీ బాలల హక్కులను కాపాడే బాధ్యత తీసుకోవాలని రాయచోటి డిప్యూటీ ఈవో శివప్రకాష్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ కమిటీ విధి నిర్వహణలో ఏమి చేయాలి...ఏమి చేయకూడదనే విషయాలను వివరించి చెప్పారు. ఎంఈవోలు బాలాజీ నాయక్, శివారెడ్డి, రాజారమేష్, రామాంజనేయరెడ్డి, సికిందర్‌బాషా పాల్గొన్నారు.

5 నుంచి యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు


కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

పుల్లంపేట: ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటీఎఫ్) రాష్ట్ర స్వర్ణోత్సవ మహా సభలు కాకినాడలో ఈ నెల 5, 6, 7, 8వ తేదీలలో నిర్వహించనున్నట్లు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సీవీ.రమణమూర్తి తెలిపారు. శుక్రవారం పుల్లంపేటలో మండల విద్యాధికారులు చక్రాధర్‌రాజు, తిరుమలరావు, యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాంబశివరావు, ఎస్‌వి.రమణ, తదితరులు మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ యూటీఎఫ్ ప్రభుత్వ విద్యారంగానికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని, రాబోయే 25 సంవత్సరాలు ఉపాధ్యాయ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి కీలక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సీపీఎస్ జీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య, వరదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రసన్నరంగనాథ స్వామి కల్యాణం

రాజంపేట టౌన్: పట్టణంలోని తోట కల్యాణ మండపంలో ఆదివారం గోదాదేవి, మహాలక్ష్మీదేవి సమేత ప్రసన్నరంగనాథ స్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం కల్యాణ మహోత్సవ పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్యాణ మహోత్సవంలో భాగంగా ఉదయం 8 గంటల నుంచి గోమాత పూజ, తులసీపూజతో పాటు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.సరిత, పెంచలయ్యనాయుడు, తోట నగేష్, గంగనపల్లె వెంకటరమణ, సింధూరి, చంద్రశేఖర్‌పాల్గొన్నారు.

విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో...

సుండుపల్లె: మండల కేంద్రంలోని విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో శనివారం వేంకటేశ్వరస్వామి కళ్యాణం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఉదయం అభిషేకం, కుంకుమార్చన, 10.45 గంటలకు స్వామి కళ్యాణం నిర్వహించనున్నట్లు గోవింద మాల ధారణ బృందం తెలిపారు.

సుదర్శన్‌రెడ్డిని కలిసిన ఎంపీపీ

వీరబల్లి: గాలివీడుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు సుదర్శన్‌రెడ్డి బెయిల్‌పై ఇంటికి రావడంతో వీరబల్లి ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి, తదితరులు ఆయనను కలిశారు. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించి కుట్రపూరితంగా కేసు నమోదు చేసి జైలులో బంధించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై సర్వే

సుండుపల్లె: మండల కేంద్రంలోని అప్పన్నకుంటలో ఆక్రమణల విస్తీర్ణాన్ని జల వనరులశాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర నాయక్, రెవెన్యూ అధికారులు కలిసి శుక్రవారం సర్వే చేశారు. అనంతరం మార్కింగ్‌తో సరిహద్దులను నిర్ణయించారు. ఆక్రమణల విస్తీర్ణాన్ని లెక్కించి పంచాయతీ కార్యదర్శికి నివేదిక అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ కీర్తన, వీఆర్‌ఓ బసయ్య, వీఆర్‌ఏ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీలను వర్గీకరించాలి

రాయచోటి అర్బన్: ఎస్సీ వర్గీకరణ అంశంలో సేకరించిన అభిప్రాయాలను త్వరితగతిన నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందజేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షుడు హరిబాబు ఏకసభ్య కమిషన్ రాజీవ్‌రంజన్ మిశ్రాకు శుక్రవారం విన్నవించారు. కడపలో పర్యటించిన సభ్యులను ఎమ్మార్పీఎస్ నేతలు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని ఎస్సీలను వర్గీకరించాలని కోరారు.

సదస్సులలోనే భూ సమస్యలకు పరిష్కారం


వినతులను స్వీకరిస్తున్న సంయుక్త జిల్లా కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

రైల్వేకోడూరు అర్బన్: గ్రామాలలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తెలిపారు. రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట పంచాయితీలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ ప్రజలు తమ భూసమస్యలు పరిష్కరించుకోవడానికి సదస్సులు ఉపయోగకరమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను గడువులోగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మహబూబ్‌చాంద్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండెం: మండలంలోని మల్లూరు సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దారు నరసింహులు, మండల ప్రత్యేకాధికారి చంద్రానాయక్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. 36 మంది తమ సమస్యలపై అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవపట్ల నజీర్ బాషా, రెడ్డిబాబు, శ్యామల, హాజీ ముని, గోవర్ధననాయక్, తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె: భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు సంబేపల్లె మండల తహసీల్దారు వేంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని గురిగింజకుంట గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో భూ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కార దిశగా అడుగులు వేస్తోందన్నారు. అనంతరం అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రఘునాథరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పుల్లంపేట: రెవెన్యూ రికార్డులలో అనర్హుల పేర్లను తొలగించాలని మండల పరిధిలోని దేవసముద్రంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తల్లెం సుధీర్ రెడ్డి తహసీల్దారుకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలోని సర్వే నెంబర్ 532లో అనర్హులకు పట్టాలిచ్చారని, వారు ఇక్కడ లేనందున తొలగించాలని కోరారు. తహసీల్దారు మాట్లాడుతూ 16 అర్జీలు అందాయని వాటిని సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

పెనగలూరు: మండలంలోని సిద్ధవరం పంచాయతీలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో 27 వినతులు వచ్చాయని తహసీల్దారు ఇంద్రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినతులను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

వీరబల్లి: మండలంలో జరిగే సదస్సులలో రైతుల సమస్యలను పరిష్కరించుకోవచ్చని తహసీల్దారు శ్రావణి తెలిపారు. ఓదివీడు సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శంకరమ్మ, నాగార్జునాచారి, తదితరులు పాల్గొన్నారు.